సమాచారం

'ఆమ్‌వాలీ దిల్‌దారీ' లో నాగ్

సాక్షి,సిటీబ్యూరో: శీతల పానీయం మాజా, కోకోకోలా ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ఆమ్ వాలీ దిల్‌దారీ బినా నామ్ వాలీ దిల్ దారీ' ప్రచారంలో టాలీవుడ్ హీరో నాగార్జున భాగం పంచుకుంటున్నారు. ఈ విషయాన్ని బ్రాండ్ నగర ప్రతినిధులు ఓ ప్రకటనలో తెలిపారు. బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్, నటి పూజా హెగ్డేలతో పాటు నాగార్జున కూడా దీనిలో పాలు పంచుకుంటున్నారని పేర్కొన్నారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి పాపారాయుడునగర్‌లోని శ్రీసంజీవని ఆంజనేయస్వామి దివ్య విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం శుక్రవారం నుంచి ఆదివారం వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు.

క్లుప్తంగా

తాగునీటి సమస్య పరిశీలన

భాగ్యనగర్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఉజ్జయిని మహంకాళినగర్ కాలనీవాసులు మంజీరా తాగునీటి సమస్యను స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన గురువారం ఆ ప్రాంతంలో పర్యటించి సమస్యను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాలనీలో మంజీరా వాటర్‌ప్రెషర్ సరిపోవడం లేదన్నారు. చంద్రమ్మ కాలనీ వరకు వచ్చిన మిషన్ భగీరథ పైపు లైన్లను ఉజ్జయిని మహంకాళి నగర్ వరకు అనుసంధానం చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్, పాండు, పోశెట్టి గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులకు మార్గం సుగమం

కూకట్‌పల్లి: మూసాపేట క్రాస్ రోడ్డు నుంచి కైత్లాపూర్ వయా కూకట్‌పల్లి మున్సిపల్ ఆఫీస్ రోడ్డు మార్గంలో రోడ్డు విస్తరణ పనులు చాలా వరకు పూర్తయ్యాయి. రెయిన్‌బో విస్టా నుంచి కైత్లాపూర్‌కు వెళ్లే దారిలో రోడ్డు విస్తరణ పనులు ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. ఆ స్థల నిర్వాహకులతో జోనల్ కమిషనర్ వి.మమత చొరవతో డీసీ రవికుమార్, సహాయ పట్టణ ప్రణాళికాధికారి డి. మల్లేశ్వరల కృషితో జరిపిన చర్చలు ఫలించాయి. జనవరి 31 నాడు రోడ్డు విస్తరణలో భాగంగా కోల్పోతున్న 10984.98 చదరపు గజాల స్థలం

విద్యార్థుల ప్రతిభాపాటవాలను వెలికితీయాలి

బాలానగర్: విద్యార్థుల్లో దాగి ఉండే ప్రతిభా పాటవాలను వెలికి తీసి వారిని ప్రోత్సహిస్తే మన దేశానికి వారే దిక్సూచి అవుతారని అప్సా ఫౌండేషన్ సంస్థ హైదరాబాద్ మేనేజర్ బస్వరాజ్ అన్నారు. గురువారం బాలానగర్ జెడ్పీహెచ్ఎస్‌లో గతేడాది పదో తరగతి ఫలితాల్లో స్కూల్ టాపర్లుగా నిలిచిన ప్రగతి, శృతిలకు రూ.3వేల చొప్పున చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఆంజనేయులు, గోవర్ధన్‌రెడ్డి, గోవింద్, రామ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

బాలానగర్: బలానగర్ డివిజన్ పరిధిలోని వినాయక్‌నగర్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను గురువారం కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ రాములు, బీఆర్ఎస్ నాయకులు మొహమ్మద్ కాజా, యాదగిరి, నర్రా దేవేందర్‌రెడ్డి, మొహమ్మద్ బాబా, నాగేందర్‌గౌడ్, కాలనీ అధ్యక్షుడు సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

మీతో సాక్షి వినూత్న కార్యక్రమం

- కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ వి.మమత
- సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావడంలో కీలకపాత్ర
- జెడ్‌సీకు సమస్యల నివేదిక అందజేసిన 'మీతో సాక్షి' కమిటీ
- 30వేల మంది వద్దకు సమస్యలు తెలుసుకుని వెలుగులోకి తెచ్చాం: మీతో సాక్షి కమిటీ



జెడ్‌సీ మమతకు సమస్యలను వివరిస్తున్న 'మీతో సాక్షి' కమిటీ సభ్యులు


సమస్యల నివేదికను అందజేస్తున్న రాజకీయ విశ్లేషకులు వేణుగోపాల్‌రెడ్డి, ప్రెసిడెన్షియల్ అవార్డు గ్రహీత డా. సాజితా ఖాన్, సాక్షి చీఫ్ జనరల్ మేనేజర్ కమల్ కిషోర్‌రెడ్డి, మీతో సాక్షి ఇన్‌చార్జి రమణకుమార్

కూకట్‌పల్లి: ప్రజా సమస్యల పరిష్కారంలో 'సాక్షి' మీడియా చేస్తున్న ప్రయత్నం ఎంతో అభినందనీయమని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ వి.మమత తెలిపారు. సాక్షి మీడియా ఆధ్వర్యంలో 'మీతో సాక్షి'కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారి సమస్యల పరిష్కారంలో 'సాక్షి' భాగస్వామ్యమై నిర్దిష్ట ప్రదేశాన్ని ఎంచుకొని కొద్ది రోజుల పాటు ప్రచారం నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలు విన్నవించుకునేందుకు సాక్షి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంతోమంది భాగస్వాములయ్యారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న సమస్యలను టోల్ ఫ్రీ నంబర్, వాట్సప్, ఈ మెయిల్ ద్వారా తెలియజేశారు. కొన్ని సమస్యలను 'సాక్షి'అప్పటికప్పుడే అధికారులకు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించింది. మరికొన్ని సమస్యలపై 'మీతో సాక్షి' కమిటీ సభ్యులు ఓ నివేదిక తయారు చేసి గురువారం జోనల్ కార్యాలయంలో కమిషనర్‌కు అందజేసింది.

సమస్యలు వెలికి తీయడం శుభపరిణామం: జెడ్‌సీ

సాక్షి ఒకేసారి 30 వేలమంది వద్దకు వెళ్లి అక్కడి సమస్యలను నేరుగా తెలుసుకొని అధికారులకు తెలియజేయటం గొప్ప ప్రయత్నమని జెడ్‌సీ మమత అన్నారు. తమ వద్దకు రాని సమస్యలను కూడా 'సాక్షి' కమిటీ వెలికి తీయటం శుభపరిణామమని అన్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిందన్నారు. మీతో సాక్షి వినూత్న కార్యక్రమమని ఆమె పేర్కొన్నారు. కమిటీ అందజేసిన నివేదికలోని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

◆ ఇదే దిశలో 'సాక్షి'ఆధ్వర్యంలో ప్రజలకు తమ బాధ్యతను తెలియజేసే విధంగా అవగాహన కల్పించాలని ఆమె కోరారు. 'సాక్షి'ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించటం వల్ల పారిశుద్ధ్య సమస్య తొలగిపోతుందన్నారు. ప్రజలకు సరైన అవగాహన లేకపోవడంతో అధికారులు, సిబ్బందిని వినియోగించుకోకుండా రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయటం, భవన నిర్మాణ సామగ్రి, వ్యర్థాలను వేస్తున్నారని అన్నారు. ప్రజలకు అవగాహన కలిగేలా.. తమకు సహకరించేలా సాక్షి తీసుకొచ్చిన ఈ కార్యక్రమం అభినందనీయమని కొనియాడారు.

◆ అదే విధంగా కేపీహెచ్‌బీ ప్రాంతంలోని సమస్యలను 'మీతో సాక్షి'కమిటీ ఆమెకు వివరించింది. కాలనీలోని రెండో రోడ్డులో నిర్మిస్తున్న పార్కు వద్ద అసాంఘిక శక్తులకు అడ్డాగా మారుతుందని కమిటీ సభ్యులు వేమనరెడ్డి జోనల్ కమిషనర్‌కు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ సురేష్ పోద్దార్ మాట్లాడుతూ.. హౌసింగ్ బోర్డులో మౌలిక సదుపాయాల విషయంలో అన్ని శాఖలతో సమన్వయం చేసుకొని వాటిని సత్వరం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, రాజకీయ విశ్లేషకులు వేణుగోపాల్‌రెడ్డి, ప్రెసిడెన్షియల్ అవార్డు గ్రహీత డా. సాజితా ఖాన్, సాక్షి చీఫ్ జనరల్ మేనేజర్ కమల్ కిషోర్‌రెడ్డి, 'మీతో సాక్షి' ఇన్‌చార్జి రమణకుమార్ పాల్గొని జోనల్ కమిషనర్‌కు మెమొరాండం అందజేశారు.

మహిళా సమాఖ్య ఆర్‌పీల సమస్యలు పరిష్కరించండి


ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేస్తున్న మహిళా సమాఖ్య రిసోర్స్ పర్సన్లు

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని మహిళా సమాఖ్య రిసోర్స్ పర్సన్ల (ఆర్‌పీల) సమస్యలను పరిష్కరించాలని ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ వెంకటేష్‌తో కలిసి ఆర్‌పీలు గురువారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌పీలు మాట్లాడుతూ... ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఎంతగానో పనిచేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పరంగా నిర్వహించే సర్వేలలో కీలక పాత్ర పోషిస్తున్నామని తెలిపారు. జీఓ: 164ను తొలగించి ప్రభుత్వ పరంగా వేతనాలు చెల్లించాలన్నారు. వేతనాలు రూ.18వేలకు పెంచాలని కోరారు.

ఆర్‌పీలకు ప్రభుత్వ ఆరోగ్యబీమా కల్పించాలి..

◆ అదే విధంగా ఆర్‌పీలకు డ్రెస్‌కోడ్, ఐడీకార్డుల జారీతో పాటు ప్రభుత్వ ఆరోగ్యబీమా సదుపాయాన్ని కల్పించాలని విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆర్‌పీల సమస్యలను పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, ఆర్‌పీల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమటం పద్మ, ఆర్‌పీలు పరకాల స్వప్న, రూప, ప్రభావతి, పర్వీన్, లత, జ్యోతి, ప్రేమలత, ప్రమీల, పద్మ, స్వాతి, కవిత తదిదతరులు పాల్గొన్నారు.

ఘనంగా వివేకానంద కళాశాల ఫ్రెషర్స్ డే


జ్యోతి ప్రజ్వలన చేసి ఫ్రెషర్స్ డేను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్, షేక్ మస్తార్ ఆరా



చీర కట్టులో విద్యార్థినుల డ్యాన్స్

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నైనా గార్డెన్స్‌లో గురువారం వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, ఆరా సంస్థ చైర్మన్ షేక్ మస్తార్ ఆరా ముఖ్యఅతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ఈటల మాట్లాడుతూ... దేశ భవిష్యత్ నేటి యువతపై ఆధారపడి ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశం భారతదేశమని అన్నారు. స్వామి వివేకానంద ఆశయాలతో యువత ముందుకెళ్లాలని సూచించారు. షేక్ మస్తాన్ ఆరా మాట్లాడుతూ... యువత ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రాధాన్యం ఇచ్చి సమాజానికి సేవ చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన డ్యాన్స్ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కొరదాల నరేష్, డైరెక్టర్ కేవీ లావణ్య, డీన్ మౌనిక, ప్రిన్సిపాల్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అనుమతి ఇవ్వాలి

బాలానగర్: తెలంగాణ రాష్ట్ర మున్సిపల్, అవుట్ సోర్సింగ్ నాయకులు గురువారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి సహకరించాలని డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫిబ్రవరి 3వ తేదీన జరుగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి పారిశుద్ధ్య కార్మికులను అనుమతించాలన్నారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు జీవో.4 ప్రకారం రూ.24వేల వేతనం, కార్మికుల రెగ్యులరైజేషన్, ఈఎస్ఐ, ఈపీఎఫ్ సక్రమంగా అమలు చేయాలనే డిమాండ్‌తో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి.కృష్ణ, దావీదు, హరినాథ్, డి.రాములు, వి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు తెలుసుకోవడానికే పాదయాత్ర

బీజేపీ సీనియర్ నాయకుడు గజ్జల యోగానంద్

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆల్విన్‌కాలనీ డివిజన్ తులసీనగర్, భూదేవిహిల్స్‌లో ప్రజా సమస్యలు తెలుసుకోవటానికి గజ్జల యోగానంద్ గురువారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధికార పార్టీ నాయకులు, స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ చేస్తున్న భూకబ్జాల ఆగడాలకు మండిపోతున్నారని అన్నారు. ప్రజలు వారికి కేటాయించిన ఇంటి స్థలాలను కబ్జా చేసి అడిగిన వారిని డబ్బులు ఇవ్వాలని బెదిరిస్తున్నాడని పేర్కొన్నారు. ప్రశ్నించి వారిపై దారుణంగా దాడి చేస్తున్నారని వాపోయారు.

◆ డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం ద్వారా వర్షాలు కురిసిన సమయంలో వర్షపు నీరు రోడ్లపై నుంచి డ్రైనేజి నీటితో కలిసి ఇళ్లలోకి వస్తున్నాయని తెలిపారు. దోమలు పెరిగి చిన్నారులు, వృద్ధులు వాధ్యుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే వారు ఓటుతో సమాధానం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో విజిత్‌వర్మ, సురభి రవీందర్, స్రవంతి, రామరాజు, రఘు, రామకృష్ణ, రత్నకుమార్, లడ్డూ, సిద్ధు, ఈశ్వర్, నర్సింహారెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీసరస్వతి విద్యాపీఠంలో తరగతి గది ప్రారంభం


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కూకట్‌పల్లి మాజీ చైర్మన్ సీహెచ్ హనుమంతరావు, నాయినేని సూర్యప్రకాష్‌రావు

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్ కాలనీ ఫేజ్-1లోని శ్రీసరస్వతి విద్యాపీఠం స్వర్ణోత్సవ భవనంలో నూతనంగా రెండంతస్తులు నిర్మించారు. మొదటి అంతస్తును బీజేపీ సీనియర్ నాయకుడు నాయినేని సూర్యప్రకాష్‌రావు ఆయన కుమార్తె స్వర్గీయ కుమారి నాయినేని నీలిమ జ్ఞాపకార్థం 3 లక్షల 50వేల రూపాయలు విరాళంగా ఇచ్చి తరగతి గది నిర్మాణానికి సహకరించారు. గురువారం ఈ తరగతి గదిని కూకట్‌పల్లి మాజీ చైర్మన్ సీహెచ్ హనుమంతరావు, నాయినేని సూర్యప్రకాష్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్జునపల్లి సూర్యరావు, సీనియర్ నాయకులు నాయినేని పద్మారావు, పాపారావు, వడ్డేపల్లి శ్రీనివాస్‌రావు, రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం.. చిన్నారులకు ఆట వస్తువులు


అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న స్పెక్ట్రా గ్రూప్ ప్రతినిధులు

కూకట్‌పల్లి: రాజీవ్ గృహకల్ప ప్రాంతంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు స్పెక్ట్రా గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ జగన్మోహన్ జన్మదినం పురస్కరించుకొని గురువారం పలకలు, కుర్చీలు, ఆటవస్తువులు అందజేశారు. అనంతరం ఆల్విన్‌కాలనీలోని రాజేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెక్ట్రా గ్రూప్ ఏజీఎం రాజేశం, కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎర్ర యాకన్న, సీనియర్ జర్నలిస్టు బైరాగి చంద్రమోహన్, ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రామారావు, వృద్ధాశ్రమ వ్యవస్థాపకురాలు రాజేశ్వరి, జర్నలిస్టులు వెంకట్, బాలరాజు, రంజిత్, అనిల్, నాగార్జున, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణం ఎప్పటికి పూర్తవుతుందో.?

- రెండేళ్ల క్రితం పనులను నిలిపేసిన కాంట్రాక్టర్
- ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా పనులు
- కాలనీ సమావేశాలు, ఫంక్షన్లు జరుపుకోవడానికి ఇబ్బందులు
- అపార్ట్‌మెంట్‌లోనే సమావేశాలు నిర్వహించుకుంటున్న వైనం

అర్ధంతరంగా నిలిచిన సమతానగర్ కమ్యూనిటీహాల్ పనులు


సమతానగర్‌లో అసంపూర్తిగా నిలిచిపోయిన కమ్యూనిటీహాల్ నిర్మాణం



భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని సమతానగర్‌లో అర్ధంతరంగా నిలిచిపోయిన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు పునః ప్రారంభించేందుకు ఎవరూ ముందుకురావడం లేదు. జీ ప్లస్ 1 విధానంలో నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ దాదాపు రెండేళ్ల క్రితం పనులను నిలిపేశారు. చుట్టుపక్కల ఏ కాలనీ చూసినా కమ్యూనిటీ హాళ్లు ఉన్నాయి. సమతానగర్‌లో మాత్రం కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరగకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తోందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పార్కుల్లోనే కాలనీ సమావేశాలు..

కాలనీకి సంబంధించి ఏదైనా జనరల్ బాడీ సమావేశం నిర్వహించుకోవాలంటే అపార్ట్‌మెంట్ లేదా పార్కులో జరుపుకోవాల్సి వస్తోందని చెబుతున్నారు. కాలనీ లే అవుట్‌లో భాగంగా అప్పట్లో ప్రజావసరాల కోసం ఖాళీ స్థలాలను వదిలిపెట్టారు.ఇప్పటికే రెండు చోట్ల పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు.ఓ పార్కులో వ్యాయామ పరికరాలను ఏర్పాటు చేశారని మరో పార్కులో సుందరీకరణ పనులను ఇటీవలే ప్రారంభించారని పేర్కొంటున్నారు.

మరో ఖాళీ స్థలంలో రెండు స్లాబ్‌ల నిర్మాణం

మరో ఖాళీ స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రతిపాదించడమే కాకుండా అప్పట్లో జీహెచ్ఎంసీ నిధులతో పనులు ప్రారంభించడంతో పాటు రెండు స్లాబ్‌ల నిర్మాణం కూడా జరిపారు. నిధుల కొరతతో రెండేళ్ల క్రితమే నిర్మాణం ఆగిపోయింది. అప్పటి నుంచి ఎవరూ అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని చెబుతున్నారు. అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీహాల్ స్థలం కాస్తా చెత్త డంపింగ్‌యార్డుగా మారిపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కమ్యూనిటీహాల్ నిర్మాణం పూర్తి చేయాలని కోరుతున్నారు. భవనం ముందున్న ఖాళీ స్థలాన్ని సుందరీకరించాలని అంటున్నారు.

నిధుల కోసం ప్రతిపాదనలు పంపాం..

సమతానగర్‌లో కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులపై జీహెచ్ఎంసీ ఏఈ రాజీవ్‌ను వివరణ కోరగా మధ్యలోనే నిలిచిపోయిన పనుల కోసం ఫిబ్రవరి నెలలో నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపించామన్నారు. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభించి పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు.

నిబంధనలు పాటించని వాణిజ్య సంస్థలపై చర్యలు తీసుకోండి

మూసాపేట: నియమాలను ఉల్లంఘిస్తూ అగ్నిప్రమాదం జరిగితే ఎలాంటి భద్రత ప్రమాణాలు పాటించని వాణిజ్య వ్యాపారసంస్థలపై చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ వి.మమతకు గురువారం మూసాపేట డివిజన్ కార్పొరేటర్ కోడిచర్ల మహేందర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో కూకట్‌పల్లిలోని శివపార్వతి సినిమాహాలులో జరిగిన అగ్నిప్రమాదం, సికింద్రాబాద్ దక్కన్‌మాల్ ప్రమాదం, చిక్కడపల్లి ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఉన్న మాల్స్, హాస్పిటల్స్, సినిమాహాల్స్ నియమాలను అతిక్రమించి నడుపుతున్నారని తెలిపారు. అనుకోని ప్రమాదాలు సంభవిస్తే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని లేఖలో ప్రశ్నించారు.

◆ అదే విధంగా మూసాపేట డివిజన్‌లో లక్ష్మీకళ సినిమా హాలు స్థలంలో గతంలో రెండు స్క్రీన్‌లు మాత్రమే ఉండేవన్నారు. ప్రస్తుతం 4 స్క్రీన్‌లకు పెంచడంతో ఎక్కువ మంది సినిమా వీక్షించేందుకు వస్తున్నారని తెలిపారు. ఈ ప్రదేశంలో ఏ చిన్న ప్రమాదం జరిగినా అధిక ప్రాణ, ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. కొత్త సినిమా విడుదలైతే వాహనాలను రోడ్లపైనే పార్కింగ్ చేస్తున్నారని తెలిపారు. లక్ష్మీకళ థియేటర్ స్థలంలో పాత పద్ధతి కొనసాగించేలా, ముందస్తు జాగ్రత్తలు తీసుకునే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పోలాకి కిషోర్, దేవదానం తదితరులు పాల్గొన్నారు.


కూకట్‌పల్లి జెడ్‌సీకి వినతిపత్రం అందజేస్తున్న మూసాపేట కార్పొరేటర్ మహేందర్